# ధోని అంటే కూల్ అండ్ కామ్



టీమ్ఇండియా () మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనికి () ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలువురు మాజీ క్రికెటర్లు ధోని గురించి మాట్లాడారు.

అతడో అద్భుతం

'ఎంఎస్ ధోని ఓ అద్భుతమైన ఆటగాడు. భారత్‌కు వరల్డ్ కప్‌ను అందించిన గొప్ప క్రికెటర్. తన జట్టులోని ఆటగాళ్ల బలాలేంటో ఓ కెప్టెన్‌గా అతడికి తెలుసు. అందుకే వాటిని జట్టు కోసం పూర్తిస్థాయిలో ఉపయోగించాడు. భారత్.. వరల్డ్ కప్ గెలుచుకునేలా కృషి చేశాడు. ఐపీఎల్‌లోనూ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న జట్టును అయిదుసార్లు టైటిల్ విజేతగా నిలిపాడు.' అని దినేశ్ కార్తిక్ అన్నాడు.

వేగానికి పెట్టింది పేరు

'ఎంఎస్ ధోని వేగానికి పెట్టింది పేరు. కళ్లు మూసి తెరిచేంతలో చాలా స్పీడ్‌గా స్టంపింగ్ చేయడంలో దిట్ట. అలాగే క్రికెట్‌లో సాధారణంగా కెప్టెన్లు తీవ్రమైన ఒత్తిడిలో ఉంటారు. కానీ ధోని ఎప్పుడూ ఒత్తిడిలో కనిపించలేదు. మైదానంలో కూల్ అండ్ కామ్‌గా ఉండేవాడు. సారథిగా సరైన నిర్ణయాలు తీసుకునేవాడు' అని నాసిర్ హుస్సేన్ కొనియాడాడు.

హెలికాప్టర్ షాట్లతో..

'ఎంఎస్ ధోని హెలికాప్టర్ షాట్లతో పరుగులు రాబట్టాడు. జట్టుకు అవసరమైన సమయంలో అద్భుతంగా రాణించేవాడు' అని రికీపాంటింగ్ అన్నాడు.

నాకు చాలా గౌరవం..

'ఎంఎస్ ధోని అంటే నాకు ఎంతో గౌరవం. చాలా ఏళ్లు అతడు క్రికెట్‌కు సేవలందించాడు. జట్టును ఎన్నోసార్లు గెలిపించాడు. అతడు ఆడిన విధానం అద్భుతం' అని ఏబీ డివిలియర్స్ అభిప్రాయం వ్యక్తంచేశాడు.



# ధోని రెప్పపాటు కాలంలో స్టంపింగ్ చేస్తాడు: రవిశాస్త్రి

: కళ్లు మూసి తెరిచేంతలో మహేంద్ర సింగ్ ధోని  అత్యంత వేగంగా స్టంపింగ్ చేస్తాడని భారత మాజీ కోచ్, క్రికెటర్ రవిశాస్త్రి కొనియాడాడు. ధోని ఐసీసీ హాల్‌ఆఫ్ ఫేమ్‌లో స్థానం సంపాదించిన నేపథ్యంలో రవిశాస్త్రి ఈ వ్యాఖ్యలు చేశాడు. 'ధోని చాలా వేగంగా స్టంపింగ్ చేస్తాడు. పెద్ద పెద్ద మ్యాచ్‌లు ఆడుతున్నప్పుడు ఇతర బ్యాటర్లు అతడు తమ వెనకాల ఉండొద్దు అనుకునేవారు. ఎందుకంటే అతడు రెప్పపాటులో స్టంపింగ్ చేస్తాడు' అని రవిశాస్త్రి ఐసీసీ వేడుక సందర్భంగా అన్నాడు.

అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధికసార్లు స్టంపింగ్ చేసిన కీపర్‌గా ధోని రికార్డు సృష్టించాడు. తన కెరీర్‌లో 195 స్టంపింగ్‌లు చేశాడు. అలాగే మూడో అత్యంత విజయవంతమైన కీపర్‌గానూ గుర్తింపు పొందాడు. మొత్తం 829 సార్లు బ్యాటర్లను పెవిలియన్ బాట పట్టించాడు. కేవలం కీపింగ్‌లోనే కాదు.. జట్టుకు అవసరమైనప్పుడు బ్యాటింగ్‌లోనూ రాణించాడు. ముఖ్యంగా హెలికాప్టర్ షాట్‌కు ధోని పెట్టింది పేరు. కెప్టెన్‌గానూ భారత్‌కు ( ఎన్నో విజయాలు అందించాడు.

# అశ్విన్ అనుచిత ప్రవర్తన



కోయంబత్తూరు: తమిళనాడు ప్రిమియర్ లీగ్ (టీఎన్‌పీఎల్)లో భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ దురుసు ప్రవర్తన తీవ్ర విమర్శలకు తావిస్తోంది. మహిళా అంపైర్ వెంకటేశన్ కృతిక నిర్ణయంపై అసంతృప్తితో అశ్విన్ ప్రవర్తన అందరినీ విస్మయానికి గురిచేసింది. ఆదివారం దిండిగల్ డ్రాగన్స్, తిరుప్పూర్ తమిళియన్స్ మధ్య మ్యాచ్‌లో ఈ సంఘటన చోటుచేసుకుంది. డ్రాగన్స్ కెప్టెన్ అశ్విన్ (18), శివమ్ సింగ్ (30) ఇన్నింగ్స్‌ను ప్రారంభించారు. సాయికిశోర్ (2/10) వేసిన ఇన్నింగ్స్ 5వ ఓవర్లో అయిదో డెలివరినీ అశ్విన్ ప్యాడల్ స్వీప్ ఆడగా.. బంతి ప్యాడ్లను తాకింది. అశ్విన్ సింగిల్ కోసం పరుగెత్తగా.. బౌలర్ అప్పీల్ చేయడంతో అంపైర్ కృతిక ఔటిచ్చింది. లెగ్ స్టంప్ ఆవల బంతి పిచ్ అయినట్లు రిప్లేలో స్పష్టంగా కనిపించింది. అయితే అశ్విన్, శివమ్ సింగ్ తొలి ఓవర్లోనే లెగ్ సైడ్ వైడ్‌ల కోసం వాడుకోవడంతో రెండు సమీక్ష (డీఆర్ఎస్)లు పూర్తయ్యాయి. దీంతో అశ్విన్ డగౌట్‌కు తిరిగి వెళ్లడం మినహా మరో మార్గం లేకపోయింది. తనను ఔటివ్వడం అశ్విన్‌కు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. అంపైర్ వద్ద వాదించినా ఫలితం లేకపోయింది. మైదానాన్ని వీడుతూ అశ్విన్ సహనం కోల్పోయాడు. బ్యాటును బలంగా తన ప్యాడ్లపై కొట్టుకున్నాడు. బౌండరీ లైన్ దగ్గరికి రాగానే గ్యాలరీలోకి గ్లోవ్‌ను విసిరికొట్టాడు. అశ్విన్ దురుసు ప్రవర్తనపై టీఎన్‌పీఎల్ ఇంకా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మ్యాచ్ రిఫరీ నివేదిక ఎలా ఉండబోతుందో చూడాలి. ఈ మ్యాచ్‌లో తిరుప్పూర్ 9 వికెట్ల తేడాతో డ్రాగన్స్‌ను చిత్తుచేసింది.

## మెరిసిన కొటియాన్

భారత్-ఎ, ఇంగ్లాండ్ లయన్స్ మధ్య రెండో అనధికార టెస్టు డ్రాగా ముగిసింది. ఆల్‌రౌండర్ తనుష్ కొటియాన్ (90 నాటౌట్‌బీ 108 బంతుల్లో 10ఐ4, 1ఐ6) సత్తా చాటడంతో నాలుగో రోజు, సోమవారం 417/7 వద్ద భారత్-ఎ రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. అన్షుల్ కాంబోజ్ (51 నాటౌట్), నితీశ్ కుమార్‌రెడ్డి (42) కూడా రాణించారు. ఆట ఆఖరుకు ఇంగ్లాండ్ లయన్స్ రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 32 పరుగులు చేసింది. అన్షుల్ కాంబోజ్ రెండు వికెట్లు పడగొట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్-ఎ 348 పరుగులు చేయగా.. ఇంగ్లాండ్ 327 పరుగులకు ఆలౌటైంది.ఆఖరి రోజు ఓవర్‌నైట్ స్కోరు 163/4తో భారత్-ఎ రెండో ఇన్నింగ్స్‌ను కొనసాగించగా.. జురెల్ (28) తన స్కోరుకు 22 పరుగులు జోడించి వెనుదిరిగాడు. నితీశ్ కుమార్‌రెడ్డి (ఓవర్‌నైట్ 1)తో అయిదో వికెట్‌కు అతడు 46 పరుగులు జోడించాడు. చక్కగా బ్యాటింగ్ చేసిన నితీశ్.. శార్దూల్ (34)తో ఆరో వికెట్‌కు 47 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి ఔటయ్యాడు. కాసేపటికే శార్దూల్ కూడా ఔటైనా.. తనుష్ కొటియాన్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు.

# బ్ల్యూటీసీ ఫైనల్‌కు ఆసీస్ ప్రయాణం సాగిందిలా



వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ (లఫైనల్ జూన్ 11న (బుధవారం) ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాల మధ్య లార్డ్స్ వేదికగా జరగనుంది. పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉన్న ఆస్ట్రేలియా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు తన ప్రయాణాన్ని గొప్ప గొప్ప విజయాలతో సాగించింది. పాట్ కమిన్స్ సారథ్యంలోని ఆసీస్ జట్టు 2023-25 సైకిల్‌లో గొప్ప నిలకడను ప్రదర్శించింది. ఇంగ్లండ్‌తో యాషెస్ సిరీస్ మొదలు, భారత్‌తో బోర్డర్- గావస్కర్ ట్రోఫీ వరకు ప్రతి సిరీస్‌లోనూ గొప్ప పోరాట పటిమను ప్రదర్శించింది. శ్రీలంకలో 14 సంవత్సరాల తర్వాత 2-0 తేడాతో సిరీస్‌ను ఆస్ట్రేలియా కైవసం చేసుకుంది. అలాగే 2015 తర్వాత మొదటిసారిగా బోర్డర్- గావస్కర్ ట్రోఫీని గెలుచుకుంది. ప్రస్తుతం డబ్ల్యూటీసీ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది.

ఇంగ్లండ్‌తో డ్రా!

ఆస్ట్రేలియా జట్టు, ఇంగ్లండ్ టీమ్ మధ్య 2023లో జరిగిన యాషెస్ సిరీస్ డ్రాగా ముగిసింది. మొదటి రెండు మ్యాచ్‌లు గెలిచిన ఆస్ట్రేలియా, మూడు, నాలుగో మ్యాచ్‌ల్లో ఓటమి పాలైంది. ఈ సిరీస్‌లో 23 వికెట్లతో ఆస్ట్రేలియన్ క్రికెటర్ మిచెల్ స్టార్క్ ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా నిలిచాడు.

పాకిస్థాన్‌ను క్లీన్ స్వీప్ చేసి..!

స్వదేశంలో పాకిస్థాన్‌తో జరిగిన సిరీస్‌లో ఆస్ట్రేలియా విజృంభించింది. మూడు టెస్టు మ్యాచ్‌లు జరిగితే అన్నింటిలోనూ విజయం సాధించింది. మొదటి మ్యాచ్‌లో అయితే ఏకంగా 360 పరుగుల తేడాతో విజయకేతనం ఎగురవేసింది. రెండో టెస్టులో 79 పరుగుల తేడాతో గెలిచింది. మూడో టెస్టులో 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

వెస్టిండీస్‌తో సమం!

స్వదేశంలో వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్ డ్రాగా ముగిసింది. మొదటి టెస్టులో ఆస్ట్రేలియా 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది. రెండో టెస్టులో వెస్టిండీస్ గెలిచింది. దీంతో రెండు టెస్టుల ఈ సిరీస్ 1-1తో సమం అయింది.

న్యూజిలాండ్‌కు వైట్‌వాష్!

న్యూజిలాండ్‌లో పర్యటించిన ఆస్ట్రేలియా రెండు టెస్టులకు గాను రెండింట్లోనూ విజయం సాధించింది. న్యూజిలాండ్‌ను వైట్‌వాష్ చేసింది. మొదటి టెస్టులో 172 పరుగుల తేడాతో గెలుచుకుంది. రెండో టెస్టులో మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

భారత్‌పై విజయం..

స్వదేశంలో భారత్‌తో (%ుఖఎ ×అఆఖు%) జరిగిన బోర్డర్- గావస్కర్ ట్రోఫీని 3-1తో ఆస్ట్రేలియా కైవసం చేసుకుంది. మొదటి టెస్టు మ్యాచ్‌లో 295 పరుగులతో ఆసీస్ జట్టు గెలుపొందింది. రెండో మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 10 వికెట్ల తేడాతో విజయకేతనం ఎగురవేసింది. మూడో మ్యాచ్ డ్రాగా ముగిసింది. నాలుగో మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 184 రన్స్‌తో విజయం సాధించింది. అయిదో మ్యాచ్‌లోనూ కంగారూ జట్టు 6 వికెట్ల తేడాతో గెలుపొందింది.

శ్రీలంకలో విజయకేతనం!

బోర్డర్- గావస్కర్ ట్రోఫీ అనంతరం ఆసీస్ జట్టు శ్రీలంకలో పర్యటించింది. టెస్ట్ సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. 2011 తర్వాత ఆస్ట్రేలియా.. శ్రీలంకలో టెస్ట్ సిరీస్ గెలుచుకుంది. ఆసీస్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య బుధవారం డబ్ల్యూటీసీ ఫైనల్ ప్రారంభం కానుంది. ఇందులో విజేతగా నిలిచినవారు డబ్ల్యూటీసీ 2023-25 విజేతగా నిలుస్తారు. తర్వాత జూన్ 20 నుంచి ఇంగ్లండ్, భారత్ మధ్య టెస్ట్ సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌తోనే డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్ ప్రారంభం కానుంది.

# ఇంగ్లండ్ టూర్..
# టీమ్ ఇండియా ఓపెనర్లు ఎవరు?




ఇంగ్లండ్‌తో టీమ్ ఇండియా ఐదు టెస్టుల సిరీస్ ఆడనున్న విషయం తెలిసిందే. ఈనెల 20న తొలి టెస్ట్ మొదలవుతుంది. ఈ సిరీస్‌లో టీమ్ ఇండియా)కు ఓపెనర్లుగా ఎవరుంటే బాగుంటుంది. ఎంపిక చేసిన 18 మంది ప్లేయర్లలో శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్, కేఎల్ రాహుల్, అభిమన్యు ఈశ్వరన్ ఓపెనింగ్ అనుభవం ఉన్నవాళ్లే. మీ అభిప్రాయం ప్రకారం ఈ సిరీస్‌కు టీమ్ ఇండియా ఓపెనర్లు ఎవరైతే బెటర్. దిగువ పోల్‌లో తెలియజేయండి.

తమిళనాడు ప్రిమియర్ లీగ్ (టీఎన్‌పీఎల్)లో భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ దురుసు ప్రవర్తన తీవ్ర విమర్శలకు తావిస్తోంది. మహిళా అంపైర్ వెంకటేశన్ కృతిక నిర్ణయంపై అసంతృప్తితో అశ్విన్ ప్రవర్తన అందరినీ విస్మయానికి గురిచేసింది.

రోహిత్ శర్మ రిటైర్మెంట్‌తో ఇటీవలే భారత టెస్టు కెప్టెన్ అయ్యాడు శుభ్‌మన్ గిల్. రోహిత్ ఇంకా వన్డే కెప్టెన్‌గా కొనసాగుతుండగా... సూర్య టీ20 జట్టును నడిపిస్తున్నాడు. ఇటీవల ఐపీఎల్‌లో పంజాబ్ కెప్టెన్‌గా, బ్యాటర్‌గా ఆకట్టుకున్న శ్రేయస్ అయ్యర్‌కు రోహిత్ తర్వాత వన్డే కెప్టెన్సీ ఇస్తారేమోనన్న చర్చ మొదలైంది.

టీమ్ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనికి గొప్ప గౌరవం దక్కింది. అతను ఐసీసీ 'హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కించుకున్నాడు. ఏడుగురితో కొత్తగా ప్రకటించిన జాబితాలో ధోనితో పాటు మాథ్యూ హేడెన్ (ఆస్ట్రేలియా), హషీమ్ ఆమ్లా (దక్షిణాఫ్రికా) కూడా ఉన్నారు.

భారత్-ఎ, ఇంగ్లాండ్ లయన్స్ మధ్య రెండో అనధికార టెస్టు డ్రాగా ముగిసింది. ఆల్‌రౌండర్ తనుష్ కొటియాన్ (90 నాటౌట్‌బీ 108 బంతుల్లో 10ఐ4, 1ఐ6) సత్తా చాటడంతో నాలుగో రోజు, సోమవారం 417/7 వద్ద భారత్-ఎ రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది.

స్వదేశంలో భారత్ ఆడే సిరీస్‌ల్లో రెండు మ్యాచ్‌ల వేదికలను మారుస్తున్నట్లు సోమవారం బీసీసీఐ ప్రకటించింది. ముందు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం వెస్టిండీస్‌తో టెస్టు మ్యాచ్‌కు కోల్‌కతా, దక్షిణాఫ్రికాతో టెస్టుకు దిల్లీ ఆతిథ్యమివ్వాల్సింది.

జట్టుకు నాయకత్వం వహించడం తనకెంతో ఇష్టమని పంజాబ్ కింగ్స్ సారథి శ్రేయస్ అయ్యర్ అన్నారు. నాయకత్వ పాత్ర తనలోని అత్యుత్తమ ప్రతిభను బయటకు తీసుకొస్తుందని శ్రేయస్ తెలిపాడు. ఐపీఎల్‌లో నిరుడు కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు ట్రోఫీ అందించిన శ్రేయస్..

టెన్నిస్ అనగానే ఇన్నాళ్లూ అభిమానులకు గుర్తొచ్చేది రోజర్ ఫెదరర్, రఫెల్ నాదల్, నొవాక్ జకోవిచ్‌లే. వీరిలో రోజర్, రఫా ఆటకు వీడ్కోలు చెప్పేశారు. నొవాక్ కెరీర్ చరమాంకంలో ఉన్నాడు. మరి దిగ్గజాల తర్వాత ఎవరు? ఆటతో అలరించి..

ఫ్రెంచ్ ఓపెన్‌లో సెమీఫైనల్ చేరి ఆశ్చర్యపరిచినా ఫ్రాన్స్ యువ సంచలనం లూయిస్ బైసున్.. డబ్ల్యూటీఏ ర్యాంకింగ్స్‌లో గణనీయమైన పురోగతి సాధించింది. ఫ్రెంచ్ ఓపెన్‌కు ముందు 361వ స్థానంలో ఉన్న బైసున్..

ప్రొ హాకీ లీగ్ ఐరోపా అంచెలో భారత్ వరుసగా రెండో ఓటమిని చవిచూసింది. సోమవారం 2-3 గోల్స్‌తో నెదర్లాండ్స్ చేతిలో ఓడింది. ఆట ఆరంభంలోనే భారత్ దూకుడుగా ఆడింది. 20వ నిమిషంలో అభిషేక్ చేసిన గోల్‌తో ఆధిక్యంలోకి వెళ్లింది.

పోర్చుగల్ ఫుట్‌బాల్ సూపర్‌స్టార్ కన్నీళ్లు పెట్టుకున్నాడు. కానీ అది బాధతో కాదు ఆనందంతో! యూఈఎఫ్ఏ నేషన్స్ లీగ్‌లో పోర్చుగల్ విజేతగా నిలవడంతో రొనాల్డో ఉద్వేగాన్ని నియంత్రించుకోలేకపోయాడు.

భారత షూటర్లకు సవాల్. మంగళవారం మ్యూనిక్ వేదికగా ప్రపంచకప్ ఆరంభం కాబోతోంది. హైదరాబాదీ అమ్మాయి ఇషా సింగ్ ఈ టోర్నీ బరిలో దిగుతుంది. మహిళల 25 మీటర్ల పిస్టల్ విభాగంలో ఆమె పోటీలో ఉంది.

# థ్రిల్లర్ సినిమాను తలపిస్తున్న తెలుగు ఇండస్ట్రీ పరిణామాలు

అద్దె ప్రాతిపదికన సినిమాలు ప్రదర్శించలేకపోవడంతో జూన్ 1 నుంచి థియేటర్లు బంద్ చేయాలని నిర్ణయించినట్లు మే 18న వార్తలు వచ్చాయి. అదిగో అక్కడ నుంచి మొదలైంది అసలు కథ. ఈ ప్రకటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. ముఖ్యంగా పవన్‌కల్యాణ్ 'హరి హర వీరమల్లు' విడుదల ఉన్న నేపథ్యంలో థియేటర్ల బంద్ ప్రకటన రావడంతో సర్వత్ర చర్చనీయాంశమైంది. కావాలనే బంద్ అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారంటూ అటు న్యూస్ ఛానళ్లు, ఇటు సోషల్‌మీడియాలోనూ వివిధ విశ్లేషణలు వచ్చాయి.



దిద్దుబాటు చర్యలకు దిగినా..

వరుస కథనాలతో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఒక్కసారిగా ఉలిక్కి పడింది. థియేటర్ల బంద్ అనేది తప్పుగా చిత్రీకరించారని, చర్చలు జరగకపోతే ఆ నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందన్నది మాత్రమే నిజమని ప్రకటించింది. కేవలం ఒక్క సినిమాను దృష్టిలో పెట్టుకుని థియేటర్‌లను బంద్ చేస్తున్నామనడం సరికాదంటూ వివరణ ఇచ్చింది. 30మందితో కమిటీని ఏర్పాటు చేసి, ఆగస్టులోగా సమస్యలను పరిష్కరిస్తామని ఫిల్మ్ ఛాంబర్ తెలిపింది. ఈ క్రమంలోనే 'ఆ నలుగురు' అంటూ ఇండస్ట్రీలో ఎప్పటి నుంచో వినిపిస్తున్న మాట మరోసారి హాట్‌టాపిక్ అయింది. పరిశ్రమలో జరుగుతున్న పరిణామాలు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ దృష్టి రావడంతో ఆయన ఒక్కసారిగా లేఖ విడుదల చేసి అసహనం వ్యక్తం చేశారు.

మీకు కనీస కృతజ్ఞత లేదు..

మీరు ఇచ్చిన ఈ రిటర్న్ గిఫ్ట్‌ను తగిన విధంగానే స్వీకరిస్తానంటూ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేయడం సంచలనమైంది. ఇక నుంచి వ్యక్తిగత విజ్ఞాపనలు, చర్చలకు తావులేదని, సంబంధిత విభాగం ప్రతినిధులతోనే చర్చిస్తానని, వాటినే సంబంధిత విభాగాలకు పంపిస్తానని పవన్ కరాఖండీగా చెప్పేశారు. ఇటు పవన్ ఘాటు ప్రకటన.. అటు థియేటర్ల బంద్ ప్రకటన వెనుక ఉన్న కుట్రదారులను తెలుసుకోవాలని ఏపీ మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలతో సినీ పరిశ్రమ పెద్దలు వరుస ప్రెస్ మీట్‌లతో వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు.

అల్లు అరవింద్ అలా.. దిల్‌రాజు ఇలా..

పవన్‌కల్యాణ్ ( సినిమా విడుదలకి ముందు థియేటర్లు మూసేయాలని ప్రయత్నించడం దుస్సాహసమేనంటూ ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ వెంటనే ప్రకటించారు. తనకు 15 థియేటర్లు కూడా లేవని, లీజ్ గడువు లేకపోతే వాటిని పునరుద్ధరించే ప్రయత్నం కూడా చేయలేదన్నారు. అలాగే, పవన్ సినిమాల్ని ఆపే దమ్ము, ధైర్యం ఎవరికీ లేవని టీఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు వివరణ ఇచ్చారు. 'హరి హర వీరమల్లు' చిత్రమే లక్ష్యంగా థియేటర్ల బంద్‌ను తెరపైకి తీసుకొచ్చారన్నది కేవలం అపోహేనని.. అసలు బంద్ చేయాలన్న ఉద్దేశమే ఎవరికీ లేదన్నారు. తన వద్ద ఉన్నవి 30 థియేటర్లు మాత్రమేనని తెలిపారు. ఇండస్ట్రీలో అందరూ ఎవరి దారి వారిదన్నట్లుగా ఉన్నారని.. తమకేమైనా సమస్య వస్తే వ్యక్తిగతంగా వెళ్లి ప్రభుత్వాన్ని కలుస్తున్నారు తప్ప.. సమష్ఠిగా వెళ్లి సమస్యల్ని పరిష్కరించుకోవాలన్న ఆలోచన చేయట్లేదని దిల్‌రాజు చెప్పారు.

మరోసారి 'వీరమల్లు' వాయిదా..

ఎన్నో ఏళ్ల చిత్రీకరణ జరుపుకొన్న 'హరి హర వీరమల్లు'ను జూన్ 12న విడుదల చేసేందుకు నిర్మాత ఏఎం రత్నం అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. సినిమా నిర్మాణ వ్యయం పెరిగి పోవడంతో కథానాయకుడు పవన్‌కల్యాణ్ తాను తీసుకున్న అడ్వాన్స్‌ను కూడా తిరిగి ఇచ్చేశారు. మరోవైపు టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇవ్వాలని కోరుతూ నిర్మాత తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను కలిశారు. పవన్ సినిమా విడుదలైతే సమస్య ముగిసిపోతుందనుకున్నారు. కానీ, చివరి నిమిషంలో సినిమాను వాయిదా వేస్తున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది.

బన్నీ వాస్ పోస్ట్ వైరల్..

నిర్మాతలు, ఎగ్జిబిటర్లు ప్రస్తుతం పర్సంటేజీ విధానంపై కాకుండా ప్రేక్షకులను తిరిగి థియేటర్లకు రప్పించడంపై దృష్టి పెట్టాలంటూ బన్నీ వాస్ పోస్ట్ వైరల్ అయింది. థియేటర్లలో విడుదలైన నెలలోపే ఒక చిత్రాన్ని ఓటీటీలోకి తీసుకురావడం వల్ల.. భవిష్యత్తులో సింగిల్ స్క్రీన్ థియేటర్లు భారీస్థాయిలో మూతపడే ప్రమాదం ఉందని ఈ విషయాన్ని అందరూ గ్రహించాలంటూ హితవు పలికారు.

ఇక్కడే మరో ట్విస్ట్..

తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ నూతన కార్యవర్గానికి మూడోసారి అధ్యక్షుడిగా సునీల్ నారంగ్, కార్యదర్శిగా శ్రీధర్‌ను సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో నూతనంగా ఎన్నికైన సభ్యుల నుంచి కాస్త ఘాటు స్పందనలే వచ్చాయి. ముఖ్యంగా కార్యదర్శి శ్రీధర్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం ఇండస్ట్రీలో దుమారం రేపాయి. థియేటర్ల బంద్ అంశాన్ని ఇద్దరు దర్శకులు, మరో ఇద్దరు నిర్మాతలు వివాదంగా మార్చారని, త్వరలోనే వారి పేర్లను బయటపెట్టి రిటర్న్ గిఫ్ట్ ఇస్తానని అన్నారు. జనవరి నుంచి మూడు సినిమాలు మాత్రమే హిట్ అయ్యాయని, పవన్ కల్యాణ్ సినిమా కోసం థియేటర్లను ఖాళీగా ఉంచితే ఇప్పుడు ఆ సినిమా వాయిదా పడిందని, ఇప్పుడు తమ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఒక సినిమా డిజాస్టర్ అయితే, ఆ హీరోని పిలిచి రూ.13 కోట్ల రెమ్యునరేషన్ ఇచ్చారంటూ ఆరోపించారు. ఇదే సమావేశంలో పాల్గొన్న ఫిల్మ్ ఛాంబర్ కొత్త అధ్యక్షుడు మాత్రం హీరోల రెమ్యునరేషన్ గురించి మాట్లాడే హక్కు తమకు లేదని, హీరోలు ఎక్కువ సినిమాలు చేయాలనేదే తమ ఆకాంక్ష అని నష్ట నివారణ చర్యలు చేపట్టే ప్రయత్నం చేసినా, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. శ్రీధర్ వ్యాఖ్యలు హాట్ టాపిక్ కావడంతో అధ్యక్షుడిగా ఎన్నికైన సునీల్ నారంగ్ 24 గంటలు గడవక ముందే తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

సునీల్ నారంగ్ రాజీనామా..

తనని సంప్రదించకుండానే కొందరు ప్రకటనలు ఇస్తున్నారని సునీల్ తన రాజీనామా ప్రకటనలో తెలిపారు. తన ప్రమేయం లేకుండా ఇచ్చిన ప్రకటనలకు తాను బాధ్యుడిని కాదని అన్నారు. ఇలాంటి పరిస్థితుల దృష్ట్యా పదవిలో కొనసాగలేనని స్పష్టం చేస్తూ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

ఈ వారం థియేటర్లు ఖాళీ..?

మొత్తం చూస్తే, ఈ వారం థియేటర్లతో కొత్త సినిమాల సందడి లేనట్లే. వైభవ్ నటించిన 'హంటర్: చాప్టర్1', ఎప్పుడో తమిళంలో విడుదలై ఓటీటీలోనూ స్ట్రీమింగ్ అవుతున్న 'పాపా' అనే సినిమాలు మాత్రమే వస్తున్నట్లు ఇప్పటివరకూ అధికారికంగా ప్రకటించారు. ఈ రెండు, మూడు రోజుల్లో ఇంకేమైనా చిత్రాలు ప్రకటిస్తారేమో చూడాలి. జూన్ 20న 'కుబేర' వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఆ మరుసటి వారమే 'కన్నప్ప'ను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అసలే ఈ వేసవి కళ తప్పిందనుకుంటే, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల కారణంగా చిత్ర పరిశ్రమ 'కళ'విహీనంగా మారింది.

# నా మనసు నీకు తెలియదా?

నీ తల్లిదండ్రులు కూడా నిన్ను ఇంతలా ప్రేమించలేదని బాధపడతారు...చూస్తూ ఉండు... నిన్ను నా మహారాణిలా చూసుకుంటాను'' అంటూ ఇటీవలే తన రాబోయే సినిమా 'తలైవాన్ తలైవి' చిత్రాన్ని ప్రకటించింది అందాల తార నిత్యామేనన్ ఆమె, విలక్షణ నటుడు విజయ్ సేతుపతి జంటగా నటిస్తున్న చిత్రమిది . పాండిరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమాలోని 'పొట్టల్ ముత్తయే..' అనే మొదటి గీతాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. 'నీతో ప్రేమలో పడటానికి ఏమైనా చేసే నా మనసు గురించి నీకు తెలియదా?' అంటూ సాగుతున్న ఈ పాటలో విజయ్, నిత్య వారి స్టెప్పులతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటున్నారు. సంతోశ్ నారాయణన్ సంగీతమందించారు. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటున్న ఈ సినిమాలో పరోటా మాస్టర్‌గా విజయ్, ఆయన భార్యగా నిత్యామేనన్ సందడి చేయనున్నారు. త్వరలో విడుదల తేదీని ప్రకటించనున్నట్లు తెలిపింది చిత్రబృందం.



# ఓ లక్ష్యంతో పనిచేసే మానవ యంత్రం

"వార్ 2'లో కథానాయకుడు ఎన్టీఆర్ పోషిస్తున్న పాత్రలో ఎన్నో కోణాలుంటాయి" అన్నారు ప్రముఖ కాస్ట్యూమ్ డిజైనర్ అనైతా ష్రాఫ్ అడజానియా. అందుకే ఆయన పాత్ర ( కోసం చాలా లుక్స్ డిజైన్ చేయాల్సి వచ్చినట్లు తెలిపారు. హృతిక్ రోషన్.. తారక్ కలిసి నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. యశ్ రాజ్ ఫిల్మ్స్ సంస్థ నిర్మించింది. కియారా అద్వాణీ ) కథానాయిక. ఈ స్పై యాక్షన్ సినిమా ఆగస్టు 14న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్రంలోని ఎన్టీఆర్ పాత్రకు సంబంధించిన కాస్ట్యూమ్స్, తనతో పనితీరు గురించి స్టైలిష్ట్ అనైతా ష్రాఫ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "తొలిసారి ఎన్టీఆర్‌తో కలిసి పనిచేయడం ఎంతో ఆనందాన్నిచ్చింది. ఆయన సెట్లోకి వస్తే ఆ ఎనర్జీ అంతా అందరిలోకీ వచ్చేస్తుంటుంది. తనలో ఏదో తెలియని ఆకర్షణ శక్తి ఉందనిపిస్తుంది. ఇక ఈ చిత్రంలో ఆయన పాత్రలో చాలా కోణాలు దాగి ఉంటాయి. అందుకే తన పాత్ర స్వభావాన్ని ప్రతిబింబించేలా ఎన్నో విభిన్నమైన



వార్ 2'లో ఎన్టీఆర్

కాస్ట్యూమ్స్ డిజైన్ చేశాం. ఆయన్ని ఓ లక్ష్యంతో పనిచేసే మానవ యంత్రంలా చూపించే ప్రయత్నం చేశాం" అని ఆమె చెప్పుకొచ్చారు.

# మాల్దీవులకు గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా కత్రినాకైఫ్

బాలీవుడ్ నటి కత్రినా కైఫ్ మాల్దీవులకు గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. ఈవిషయాన్ని మాల్దీవ్స్ మార్కెటింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ కార్పొరేషన్ మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. పర్యాటకులను ఆకర్షించేందుకు విజిట్ మాల్దీవ్స్ పేరుతో ప్రత్యేక సమ్మర్ సేల్ ప్రచారాన్ని తాజాగా ప్రారంభించింది. ఇందులోభాగంగానే కత్రినా కైఫ్‌ను రాయబారిగా ఎంపిక చేసినట్లు తెలిపింది.

ఈ నియామకంపై కత్రినా ఆనందం వ్యక్తంచేశారు. మాల్దీవుల అందానికి ప్రాతినిధ్యం వహించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ''మాల్దీవులు సహజ సౌందర్యాన్ని సూచిస్తాయి. ప్రశాంతంగా ఉండే ప్రదేశం. పర్యాటకులను పెంచేందుకు నావంతు కృషి చేస్తాను. దీనికి అంబాసిడర్‌గా నియమించడం ఎంతో ఆనందంగా ఉంది" అని తెలిపారు.



గతేడాది భారత్‌తో దౌత్యపరమైన వివాదానికి తెరలేపిన మాల్దీవుల కు.. పర్యాటకం రూపంలో గట్టి ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. మాల్దీవుల పర్యాటకుల విషయంలో 2023లో అగ్రస్థానంలో ఉన్న భారత్.. 2024 నాటికి ఆరో స్థానానికి చేరింది. దీంతో భారతీయులను ఆకర్షించేందుకు ఆ దేశం చర్యలు చేపడుతోంది. ఇందులోభాగంగానే కత్రినాను రాయబారిగా ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇక భారత ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే నెలలో ఆ దేశాన్ని సందర్శించనున్న సంగతి తెలిసిందే.

# మాల్దీవులకు గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా కత్రినాకైఫ్

బాలీవుడ్ నటి కత్రినా కైఫ్ మాల్దీవులకు ( గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. ఈవిషయాన్ని మాల్దీవ్స్ మార్కెటింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ కార్పొరేషన్ మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. పర్యాటకులను ఆకర్షించేందుకు విజిట్ మాల్దీవ్స్ పేరుతో ప్రత్యేక సమ్మర్ సేల్ ప్రచారాన్ని తాజాగా ప్రారంభించింది. ఇందులోభాగంగానే కత్రినా కైఫ్‌ను రాయబారిగా ఎంపిక చేసినట్లు తెలిపింది.

ఈ నియామకంపై కత్రినా ఆనందం వ్యక్తంచేశారు. మాల్దీవుల అందానికి ప్రాతినిధ్యం వహించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ''మాల్దీవులు సహజ సౌందర్యాన్ని సూచిస్తాయి. ప్రశాంతంగా ఉండే ప్రదేశం. పర్యాటకులను పెంచేందుకు నావంతు కృషి చేస్తాను. దీనికి అంబాసిడర్‌గా నియమించడం ఎంతో ఆనందంగా ఉంది" అని తెలిపారు.



గతేడాది భారత్‌తో దౌత్యపరమైన వివాదానికి తెరలేపిన మాల్దీవుల కు.. పర్యాటకం రూపంలో గట్టి ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. మాల్దీవుల పర్యాటకుల విషయంలో 2023లో అగ్రస్థానంలో ఉన్న భారత్.. 2024 నాటికి ఆరో స్థానానికి చేరింది. దీంతో భారతీయులను ఆకర్షించేందుకు ఆ దేశం చర్యలు చేపడుతోంది. ఇందులోభాగంగానే కత్రినాను రాయబారిగా ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇక భారత ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే నెలలో ఆ దేశాన్ని సందర్శించనున్న సంగతి తెలిసిందే.

